**SET - I** **X-022T(A)**

# సంగ్రహణాత్మక మదింపు - 2 - 2016-2017

## ప్రథమ భాష - తెలుగు - పేపర్ - II

## సమాధాన సరళి

## పార్ట్ - ఎ & బి

**తరగతి : 10** **మార్కులు : 40**

**మార్కులు : 30** **పార్ట్ - ఎ**

**I అవగాహన - ప్రతిస్పందన :**

1. **సంఘటనాక్రమం** **4**

ఇ) దండకారణ్యంలో సీతను వెదుకుతూ వెళుతున్న రామలక్ష్మణులకు జటాయువు కన్పించాడు.

ఈ) రామలక్ష్మణులు దండకారణ్యం నుంచి క్రౌంచారణ్యంలోకి ప్రయాణయ్యారు.

ఆ) రామలక్ష్మణులు కబంధుని క్రౌంచారణ్యంలో సంహరించారు.

అ) రామలక్ష్మణులు ఋష్యమూక పర్వతానికి చేరుకున్నారు.

**సూచన:** ఎన్ని వాక్యాలు సరియైన క్రమంలో ఉంటే అన్ని మార్కులు ఇవ్వబడును.

**అపరిచిత పద్యం - ప్రశ్నలు జవాబులు**

2. సంపద కలిగినప్పుడు బంధువులు వస్తారు.
3. చెరువు నిండినప్పుడు కప్పలు చేరుతాయి
4. ఈ పద్యం సుమతీశతకం లోనిది.
5. ఈ పద్యం ద్వారా నేవేమి గ్రహించావు?
(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

**అపరిచిత గద్యం - ప్రశ్నలు జవాబులు**

6. పొదుపు లేని మానవుడు దారం తెగిన గాలిపటం వంటివాడు.
7. కోరికలు మానవుడికి బలహీనుణ్ణి చేస్తాయి.
8. ధనము, జలము, భాషణము మొదలగు విషయాల్లో పొదుపును పాటించాలి.
9. మానవుని జీవితానికి అత్యవసరమైనది ఏది?
(ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

**కరపత్రం - ప్రశ్నలు జవాబులు**

10. మహిళలపై అనాగరికంగా, అనైతికంగా, పాశవికంగా, దాడులు జరుగుతున్నాయి.
11. కాకతి రుద్రమ్మ, మగువ మంచాల, ఝాన్సీ లక్ష్మీభాయి వంటివారు స్ఫూర్తి కలిగించారు.
12. ఎవరో వస్తారని, ఏదో చేస్తారని ఎదురుచూసి మోసపోకుమా.
13. పై కరపత్రానికి శీర్షిక సూచించండి?
    (ఇటువంటి అర్థవంతమైన ప్రశ్న రాస్తే మార్కు ఇవ్వవచ్చును)

**II వ్యక్తీకరణ -సృజనాత్మకత :**

14. భరతుడు తన అన్నగారిపై ప్రేమ, గౌరవం కలవాడు. శ్రీరాముని తన తండ్రివలె చూసుకునే స్వభావంకలవాడు. రాజ్యపాలనకు అవకాశం లభించినా తిరస్కరించిన త్యాగశీలి. శ్రీరామునికే రాజ్యాధికారం దక్కాలనే ధర్మానికి కట్టుబడిన మహోన్నత స్వభావం కలవాడు.
15. అప్పటి వరకు ఆమెలో కల్మషం లేదని గ్రహించాము. శ్రీరాముని తన పెద్ద కొడుకుగా భావించిందని గ్రహించాము. కైకకు శ్రీరాముడంటే చాలా అభిమానం వాత్సల్యం అని గ్రహించాము. శ్రీరాముని పట్ల నిజమైన మాతృమూర్తిగా కైక మాట్లాడిందని గ్రహించాము
    **సూచన:** ఇదేవిధంగా విద్యార్థులు తమ సొంత అభిప్రాయాలను తమ సొంతమాటల్లో రాసిన దానికి మార్కులు ఇవ్వబడును
16. సీతాదేవిని రావణుడు ఎత్తుకెళ్ళాడు. సీతాదేవి జాడ తెలియక శ్రీరాముడు తల్లడిల్లుతున్నాడు. ఆ పరిస్థితులలో రామలక్షణులు ఋష్యమూక పర్వతంవైపు వచ్చారు. వారిని వాలి పంపాడేమో అనుకుని సుగ్రీవుడు భయపడ్డాడు. హనుమంతుని తెలుసుకొని రమ్మని పంపాడు. హనుమంతుని మాటలు చతురతవలన శ్రీరామ సుగ్రీవులకు అగ్నిసాక్షిగా మైత్రి కుదిరింది. వాలిని వధిస్తానని, సుగ్రీవుని భార్యను తప్పక సుగ్రీవుని యొద్దకు చేరుస్తానని రాముడు వాగ్దానం చేశాడు. సీతాదేవి జాడ కనుక్కునే బాధ్యత తాను స్వీకరిస్తానని సుగ్రీవుడు వాగ్దానం చేశాడు. ఇద్దరు ఒకే రకమైన కష్టంలో ఉన్నందువలన వారి స్నేహానికి విశిష్టత ఏర్పడింది.

    (లేదా)

    నారదుని రాకతో వాల్మీకికి రామకథ తెలుసుకోవాలనే ఆసక్తి కలిగింది. క్రౌంచ పక్షిని వేటగాడు కొట్టడం చూసిన వాల్మీకికి హృదయం దయార్ద్రమైంది. ఆ శ్లోకం నుండి శ్లోకం పుట్టింది. బ్రహ్మగారి రాకతో రామాయణ రచనకు స్ఫూర్తి కలిగింది. నారదుడు వివరింపని రామకథా రహస్యాలు కూడా వాల్మీకికి స్ఫురించాయి. బ్రహ్మ ఆదేశానుసారం వాల్మీకి రామాయణ రచనకు శ్రీకారం చుట్టాడు. ఋషి, ప్రకృతి, దైవం, మనసు అన్నీ రామాయణ రచనకు వాల్మీకికి స్ఫూర్తిని కలిగించాయి.

17. **లేఖ**

| | | |
|---|---|---|
| స్థలం, తేది | – | ½ మార్కు |
| సంబోధనకు | – | ½ మార్కు |
| విషయము (దానం వలన పొందే మేలు) | – | 3 మార్కులు |
| చిరునామా | – | ½ మార్కు |
| ముగింపు | – | ½ మార్కు |

(లేదా)

- పల్లెటూళ్ళు దేశానికి పట్టుకొమ్మలు
- పల్లెలే ప్రగతికి తొలిమెట్లు
- తల్లి వంటి పల్లెను వదలకు
- పల్లె రమ్మంటుంది .... తనను కాపాడమంటుంది.
- పల్లెసీమలే స్వర్గసీమలు
- పల్లెటూళ్ళు ప్రశాంత జీవనానికి పుట్టినిల్లు
- ఆప్యాయతకు చిరునామా పల్లెటూళ్ళు
- కలుషితంకాని కమ్మని అమ్మ పల్లెటూరు.

18. **వ్యాసం**

| | | |
|---|---|---|
| శీర్షిక | – | ½ మార్కు |
| ఉపోద్ఘాతం / ప్రారంభం | – | ½ మార్కు |
| వియష విస్తరణ | – | 3 మార్కులు |
| ఉపసంహారం / ముగింపు | – | 1 మార్కు |

(లేదా)

నమస్కారమండీ! మా పాఠశాలకు వచ్చిన మీకు స్వాగతం.

- మీరు ఎప్పటి నుండి రచనలు చేస్తున్నారు?
- ఇప్పటి వరకు ఎన్ని రచనలు చేశారు?
- మీకు స్ఫూర్తి కలిగించిన వారెవరు?
- స్త్రీవాద రచనల వలన ప్రయోజనం ఏమిటి?
- మీరు పొందిన అవార్డులు, బిరుదులు తెలియజేయగలరు.
- మీ రచనలలో మీకు ఇష్టమైనది ఏది?

- మీరు సమాజంలో ఎటువంటి మార్పును కోరుకుంటున్నారు?
- వర్ధమాన కవయిత్రులకు మీరిచ్చే సందేశమేమిటి?
- ధన్యవాదములు. మీ విలువైన సమయాన్ని మాకు కేటాయించి మాకు విలువైన సందేశమిచ్చిన మీకు మరొక్కమారు నమస్సుమాంజలి.

## పార్ట్ - బి

**III భాషాంశాలు** **(20× ½= 10 మార్కులు)**

19. అనృతం ఆడటం కంటే మౌనం మేలు (బి)
20. సాధుసంగం సకలార్థ సాధకం (ఎ)
21. పంటలు రైతుల చేత పండించబడ్డాయి (డి)
22. పోతన మహాభాగవతాన్ని రచించాడు (బి)
23. తామంతా పాఠశాలకు వస్తామని విద్యార్థులు గురువులతో అన్నారు (బి)
24. 'ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది'. అని అందరూ అన్నారు. (ఎ)
25. నేటి విద్యార్థులకు వినయ విధేయతలు పెరగలేదు (డి)
26. సంశ్లిష్టవాక్యం (సి)
27. సంయుక్తవాక్యం (ఎ)
28. చేదర్థకం (ఎ)
29. క్త్వార్థం (ఎ)
30. నిండు నూరేళ్ళు చల్లగా జీవించు (సి)
31. మీరు మా ఇంటికి రావచ్చు (సి)
32. భోజనం చేసే ముందు చేతులు కడుక్కో
33. వాస్తవాన్ని గ్రహించిన సందర్భంలో ఈ జాతీయం ప్రయోగిస్తారు.
34. అభివృద్ధిచెందటం; అభివృద్ధికి పరాకాష్ట. జరిగిన సందర్భంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.
35. అనవసరమైనవి ఏరిపారేయడం లేదా ప్రక్షాళన చేయడం అనే సందర్భంలో ఈ జాతీయం ఉపయోగిస్తారు.

36,37. : అర్థవంతమైన వాక్యాలతో పదప్రయోగం చేస్తే మార్కులు ఇవ్వవచ్చును.